

# దీపం లేని గది!

పెద్దిపాల

## "నన్నో వెధవ రేప్ చేశాడు!"

హఠాత్తుగా పిడుగుపడ్డట్టున్న ఆ ప్రారంభానికి అదిరిపడ్డాడు ఎస్.ఐ. వేణు.

కళ్ళల్లో కసి తప్ప తడిలేని పద్దెనిమిదేళ్ళ దీపంలాంటి పిల్ల ఒక్కతే వచ్చి నిర్లజ్జగా నిష్పంకోచంగా చెప్పిన మొదటి వాక్యం అది!

"వ్హాట్?"

"ఎస్. నేను నిద్రపోతుండగా బోస్ అనే స్టూడెంట్ కుక్కలా చొరబడి..."

"బోసా? పెట్టుకొనే పేర్లు గాంధీలు, నెహ్రూలు,

బోస్‌లు...చేసేవి సిగ్గుమాలిన పనులు. ఛీ! ఛీ! ఇలాంటి వాళ్ళు ఆ నాయకుల పరువు తీస్తున్నారు. ప్లీజ్ కూల్ డౌన్. కూర్చుని చెప్పమ్మా. వాడికీ నీకూ ఎలా పరిచయం? అసలు నువ్వెవరవో చెప్పావు కాదు..."

"నా పేరు సత్య. బి.యస్సీ. సెకండ్ ఇయర్ చదువుతున్నాను. ఆ పశువు బి.కాం. ఫైనల్. నొటోరియస్ గాంగ్ లీడర్. కాలేజ్ కాంపస్‌లో వెర్రి వేషాలెయ్యబోతే చెప్పు తీసుకుని కొట్టాను. ఆ పగతో యిలా చేశాడు..."

"వాడు నీ రూమ్‌లోకి ఎలా రాగలిగాడు? ఆ సమయంలో మీ పెద్దవాళ్ళెవరూ లేరా?"

"మాదీవూరు కాదు. సరైన బస్ ఫెసిలిటీ లేని పల్లెటూరు. టైమంతా రాకపోకలకే సరిపోతుందని ప్రకాశం వీథిలో మా ఫ్రెండూ నేనూ ఓ రూమ్ తీసుకొని వుంటున్నాం. ఆ టైమ్‌లో మా ఫ్రెండ్ బయటికెళ్ళింది. నేనిలాంటిది జరుగుతుందని ఊహించక తలుపు చేరేసి..."

"ఐసీ. అయితే యిది జరిగింది పగలే నన్నమాట. ఇది మీ ప్రిన్సిపాల్ గార్కి..."

"చెప్పి ప్రయోజనం లేదు సర్. దయచేసి ఈ విషయాన్ని బహిరంగం చేసి నా పరువు తియ్యకండి. మీరు సిన్సియర్ ఆఫీసరని, మీ దృష్టికి తీసుకొస్తే న్యాయం జరుగుతుందని...ఎవర్నీ కన్సల్ట్ చెయ్యకుండా ఇలా ధైర్యంగా వచ్చాను."

అప్పటికి ఆవేశం చల్లారి, సత్యలో భయం చోటు చేసుకోడాన్ని ఆ పోలీసు కళ్ళు పసికట్టాయి.

"నీకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. వాడెంత దన్నున్న వాడయినా నేను లెక్కచెయ్యను. కంప్లైంటు రాసియ్యి. కేస్ రిజిస్టరు చేస్తాను.

మూర్తీ...మీరెళ్ళి సీన్ ఆఫ్ అఫెన్సు చూసిరండి"

అంతవరకు ఆ రూమ్‌లో మంత్ర ముగ్ధుడిలా కూర్చున్న ఒకే ఒక ప్రేక్షకుడు ఎ.ఎస్.ఐ. శ్రీరామమూర్తి ఎస్.ఐ. ఆర్డర్‌కి లేచి నిల్చున్నాడు.

"సర్, నాదో చిన్న అనుమానం. ఈ అమ్మాయిని చూస్తుంటే ఎక్కడా చెక్కు చెదరకుండా యింత నీట్‌గా వుంది. రేపే కేసంటే..."

"బట్టలు చింపుకొని, జుట్టు రేపుకొని రావాలంటారా సినిమాల్లోలా? ఏమీ జరక్కుండా ఏ ఆడపిల్ల అయినా యిలాంటి విషయంలో కంప్లైంటు యిస్తుందా?" ఉక్రోషంతో సత్య కళ్ళలో నీళ్ళు ఉబికాయి.

"వాట్ షి సెడ్ ఈజ్ కరెక్ట్. మిస్టర్ మూర్తీ, వెంటనే జీప్ తీసుకొని ఈ అమ్మాయి రూమ్‌కి వెళ్ళి రండి. వెళ్ళి ఈయనకు అన్నీ వివరంగా చెప్పమ్మా. నువ్వేమీ భయపడకు. ఈ అన్యాయం నా సిస్టర్‌కి జరిగినట్టుగానే భావిస్తున్నాను. నీ ధైర్యానికి మెచ్చుకుంటున్నాను."

"థాంక్యూ సర్"

పోలీస్ స్టేషన్ నుంచి తేలికపడ్డ గుండెలతో బయటపడ్డ సత్య కళ్ళలో సంతృప్తి...!

* * *

'సత్యవతీ' అని పిలిస్తే గొంగలిపురుగులాగా, 'సత్యా' అని పిలిస్తే సీతాకోక చిలుకలాగా స్పందించే ఆ పిల్లంటే ఆ కాలేజీలోని అమ్మాయిలకు గుండెల్లో గంటలు మ్రోగితే, పోకిరి అబ్బాయిలకు గుండెల్లో రైళ్ళు పరిగెడతాయి.

ఆ మాటకొస్తే సత్య పేరు చెపితే ప్రిన్సిపాల్‌కి చెమటల్లు పడతాయి. 'ఈవ్ టీజింగ్'ని అదుపుచేయలేక పోతున్నందుకు, క్రమశిక్షణ విషయంలో మెత్తగా వుంటున్నందుకు సత్య తనను ఉతికి ఆరేసిన అనుభవాల దృష్ట్యా ఆయన కాలేజీ దాదాలను బతిమాలుకుంటాడట–'ఒరేయ్ ఆ సత్య జోలికి వెళ్ళి, నా ప్రాణం మీదకు తీసుకు రాకండ్రా. మీకు పుణ్యముంటుంది' అని.

సత్య ధైర్యం గురించి బోసు చెవిని పడేసరికే–బోసు ఆగడాల గురించి సత్య వింది. కర్ణ కఠోరంగా అతని ముఠా చేసే కామెంట్స్‌కి కన్నీళ్ళు పెట్టుకొన్న వాళ్ళని చూసింది. అసహ్యమైన వాళ్ళ ప్రవర్తనకు భయపడి కాలేజి మానేసిన ఆడపిల్లల కథలు కూడా వింది. బోసుకి గుణపాఠం చెపుతానని సత్య చాలాసార్లు ఆవేశపడితే 'బోసులాంటి వాళ్ళను అరగంట సస్పెండు చెయ్యడానికి ఆరు రోజులు చలి జ్వరమొచ్చే ప్రిన్సిపాల్ వున్న కాలేజీల్లో అలాంటి రాక్షసుడి మీద కావాలని కయ్యానికి కాలు దువ్వకు. వాడు నీ జోలికొస్తే చూద్దువుగానిలే' అని ఫ్రెండ్స్ వచ్చ జెప్పారు.

'యాక్సిడెంట్ జరగడానికి మన కళ్ళే మూసుకొని పోనక్కర్లేదు–ఎదుటి వాళ్ళ కళ్ళు మూసుకుని పోయినా చాలు' వ్యట్టు సత్య బోసుతో తలపడకపోయినా–బోసే సత్యను కవ్వించాడు. "అపర సత్యభామ అంటే ఈ అమ్మాయేనా? అబ్బో! పొగరుకు తగిన ఫిగరే...ఇలా రా అమ్మడూ–నీ కొలతలు చూస్తాను" కాలేజి గేటు దాటి లోపల కడుగుపెట్టగానే వున్న 'చీఫ్ డోనార్' విగ్రహం దగ్గర తన గాంగ్‌తో నిలబడి–బోసు చేసిన కామెంట్స్‌కి ఒంటరిగా వస్తున్న సత్య దెబ్బతిన్న ఆడపాములా తలెత్తింది. మెరుపు వేగంతో బోసు దగ్గర కెళ్ళి–

"ఏ కొలతలురా నీ క్కావాల్సింది? నా చెప్పుల కొలతలే అయితే చూసుకో–తీసుకో" అంటూ అతని చెంపల మీద 'చెప్పు' ఆనవాళ్ళను ముద్రించింది. ఈ హఠాత్పరిణామానికి బోసు, అతని మిత్రబృందం షాక్ తిని–తేరుకొనే సరికి జరజరా వెళ్ళిపోతున్న త్రాచులా సత్య వెనక నుంచి కనిపించింది.

"కుక్క కాటుకి చెప్పు దెబ్బ పాత సామెత. చెప్పు దెబ్బకి కుక్క కాటు మన స్టైయిల్. దీన్ని కాటు వెయ్యకపోతే, నేను మళ్ళీ కాలేజీలో అడుగు పెట్టను"

బోసు భీషణ ప్రతిజ్ఞ సత్యకు అస్పష్టంగా వినిపించింది.

ప్రతీకారం తీర్చుకోడానికి బోసు ఎంతకైనా తెగిస్తాడని, కొన్నాళ్ళపాటు కాలేజీకి రావడం మంచిది కాదని సత్యకు ఫ్రెండ్స్ సలహా యిచ్చారు. కాని సత్య వాళ్ళ మాటల్ని ఖాతరు చెయ్యలేదు. ఒక్క రోజు కూడా కాలేజీకి సెలవు పెట్టలేదు. ఎందుకైనా మంచిదని ప్రిన్సిపాల్ మాత్రం వారం రోజులు సెలవు పెట్టేశాడు.

వారం రోజులుగా బోసు జాడ లేకపోయేసరికి–'సగం చచ్చి వుంటాడు మానవుడు. పీడ విరగడయ్యింది' అనుకొంది సత్య.

కాని ఆ ఆదివారం మధ్యాహ్నం ఆదమరచి నిద్రపోతున్న సత్య మొహం మీద బొద్దింకలు పాకుతున్నట్టనిపించి– ఉలిక్కిపడి లేచి చూసేసరికి తన మొహం మీద మొహం పెట్టి ముద్దు పెట్టుకుంటున్న నీచుడు ---

సత్య అరవాల్సిన, ప్రతిఘటించాల్సిన అవసరం లేకుండానే–"నా సంగతి తెల్సింది కదా. ఇక నాతో పెట్టుకోకు" అంటూ బయటకు పరుగుతీశాడు బోసు. పారిపోతున్న అతణ్ణి నందు చివరి వరకు వెంటాడింది సత్య. అక్కడ స్కూటర్ల మీద ఇద్దరు ముగ్గురు బోసు ఆప్తమిత్రులు. వాళ్ళకి సత్యను చూపిస్తూ వెకిలిగా నవ్వాడు బోసు---

"రేప్ చేసి దీని తిక్క తీర్చేశాం. దీని దిక్కున్న చోట చెప్పకొంటుంది. పదండిరా...!"

వెళ్ళిపోతున్న స్కూటరు చప్పళ్ళు కుక్కల అరుపుల్లా...బోసు మాటలు చెవుల్లో శూలాల్లా... అవి పించిన సత్యని అవమానం, పట్టుదల దహించాయి. ఆమె నిప్పుల ఉప్పెనయింది. రూమ్మేట్ ఉష కోసం.

## శ్రీమతి

"నేను చవట వెధవని..." అన్నాడు సాంబయ్య.

"మీరేమన్నా కాదనను"

"అయితే నువ్వు కోతివి"

"అవును. ఓ కోతికి శ్రీమతివి" చెప్పింది సాంబయ్య భార్య.

–పి.వి.రమణకుమార్

చదవతగిన పుస్తకమే, కొనతగిన పుస్తకం కూడా.

–జాన్ రస్కిన్

కూడా ఆగకుండా, ఆమె కాళ్ళు పోలీసు స్టేషన్ వైపు దారి తీశాయి.

* * *

తీరా అక్కడి తంతు అంతా చూసిన తర్వాత అనిపించింది సత్యకి– పోలీసు స్టేషన్లో రిపోర్ట్ చెయ్యడమంటే... పెనం మీద నుంచి పొయ్యిలోకి దూకడం లాంటిదనీ, అది ప్రిన్సిపాల్‌కి రిపోర్ట్ చేసినంత తేలికైన వ్యవహారం కాదనీ!

రిపోర్ట్ రాసివ్వడంతో తన పంతం నెరవేరినట్టే... తన పని పూర్తయినట్టే అనుకున్న సత్యకి అప్పుడు తెలిసిది– తను జిల్లా వైద్య శాఖాధికారి దగ్గరకు పరీక్ష నిమిత్తం వెళ్లాలని! ఆమె భయంతో తడిసి పోయింది. నోరు తడారి పోయింది. ఎస్.ఐ. ఆమె అవస్థను గమనించి మంచినీళ్ళు ఆఫర్ చేశాడు.

"సర్.. ప్లీజ్...నన్ను డి.ఎం.ఓ. గారి దగ్గరకు పంపించకండి. నేను కేసు విత్ డ్రా చేసుకుంటాను" కళ్ళు కన్నీటి చెలమలవుతుంటే ప్రాధేయపడింది సత్య.

"నో... నీకొచ్చిన భయం లేదు. మా వాళ్ళు దగ్గరుండి నిన్ను తీసుకెళ్తారు... అక్కడ లేడీ డాక్టరే ఎగ్జామిన్ చేస్తారు. ఇప్పుడు మాకు నీ సహకారం కావాలి. అలాంటి తెగ బలిసిన లం. .. కొడుకులు తప్పించుకోడానికి మాత్రం అవకాశం యివ్వకు. నువ్వు కేసు విత్ డ్రా చేసుకోడానికి నేనొప్పుకోను..."

"అది కాదు సర్..."

"నువ్వింకేమి చెప్పినా నేను వినను..." ఎస్.ఐ. వేణు సత్యను మట్లాడనివ్వడం లేదు.

"ఆ బోస్ నిజంగా నన్ను రేప్ చెయ్యలేదు. అలా ప్రచారం చేసినందుకు ప్రతీకారం తీర్చుకోవాలని మాత్రమే నేను కంప్లైంట్ చేశాను" అని వాస్తవం చెప్పాలని ఎంతగానో సత్య ప్రయత్నించింది. కాని పోలీసు జులుం ఆమె నోటిని నొక్కేసింది. గట్టిగా ఎదురు తిరిగితే ఏ కేసు బనాయిస్తారోనని భయం! 'పోలీసులకు చెలగాటం, ఫిర్యాదు చేసిన వాళ్లకి ప్రాణ సంకటం' అని ఆలస్యంగా అర్థమైన సత్య డి.ఎం.ఓ. కాళ్ళ మీద పడి నిజం చెప్పేద్దామని నిర్ణయిచుకొని గుండె లరచేత్తో పట్టుకొని జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి వెళ్ళడానికి పోలీసు జీపెక్కింది...!

* * *

జీప్ ఆగిన కుదుపుకి ఉలికిపడి లేచింది సత్య! ఆ నిద్ర కళ్ళకు ఎదురుగా కూర్చున్న కానిస్టేబుల్స్ యమభటుల్లాగా, ఫ్రంట్ సీట్‌లో వున్న ఎ.ఎస్.ఐ. మూర్తి యముడిలాగ కనిపించారు. సన్నగా వాన కురుస్తున్నట్టుంది. చలిగాలి లోపలకు దూసుకొస్తోంది. చుట్టూ చీకటి రాజ్యమేలుతోంది... జీపు ఎక్కడాగిందో, ఎందుకాగిందో... సత్యకంతా అయోమయంగా వుంది!

"డ్రైవర్ ఏమయింది?" మూర్తి అడిగాడు.

## తప్పులేదు!

హెడ్ క్లర్క్: ఎక్కడి కెళ్ళావ్, గంట నుంచీ మాయమయ్యావ్?

క్లర్క్ : హెయిర్ కటింగ్ సెలూన్ కెళ్ళాను – క్రాప్ చేయించుకున్నాను.

హెడ్ క్లర్క్: ఆఫీసు టైంలోనా? నీకు మెమో ఇస్తా, ఇక క్షమించను.

క్లర్క్: నేను తప్పు చేయలేద్సార్ – ఆఫీసు టైంలో ఎదిగినవే కదా కట్ చేయించుకున్నాను!

– ఎస్. లక్ష్మీవిద్య

"టైరు పంచరయినట్టుంది" మార్చుకోవాలి" జవాబిచ్చాడు డ్రైవర్.

"చచ్చాంరా బాబూ. అసలే వాన ఎక్కువయ్యేట్టుంది. ఎడం చేతి వైపు గుడి వున్నట్టుంది కదా. అంతవరకూ అక్కడుంటాం. టైర్ మార్చడం పూర్తి కాగానే రిపోర్ట్ చెయ్యండి" అని కానిస్టేబుల్స్‌ని ఆదేశించి–

"ప్లీజ్ ఫాలో మి" అంటూ సత్య వంక చూశాడు మూర్తి.

"ఫర్వాలేదు. నేను జీపులో వుంటాను" అంది అతని చూపులకు కలవరపడుతూ...

"నో... నో... ఇక్కడ తడిసిపోతారు. మీకేమయినా ఆయన దగ్గర నా మర్యాద దక్కదు.... పదండి" అతని అదలింపుకి సత్యకు కదలక తప్ప లేదు...!

గాలికి కరెంటు పోయిందేమో... గుడి చీకటిగా వుంది. ఎవరూ వున్న అలికిడి లేదు... ఆఖరికి దేవుడు కూడా వున్నాడో లేదో కనిపించడం లేదు! భయం భయంగా ఓ మూల గువ్వలా ఒదిగి నిల్చుంది సత్య. సిగరెట్టు ముట్టించి సత్యను ఏవేవో అడుగుతున్నాడు మూర్తి. అతని ప్రశ్నల్లో మదం, అసభ్యత స్వైర విహారం చేస్తున్నాయి. అతని ఉద్దేశం అర్థమయ్యేసరికి మూర్తి చేతులు ఆమె శరీరాన్ని తాకుతున్నాయి...!

ఆమె అసహ్యంతో అతని చేతుల్ని వెనక్కు తోసేసింది. మళ్ళీ దగ్గరకొచ్చి భుజాల చుట్టూ చేతుల్ని వెయ్యబోయిన మూర్తిని శక్తికొద్దీ ఎదిరించింది... విడిపించుకోడానికి గింజుకొంది. జీపులో వున్న కానిస్టేబుల్స్‌కి వినిపించేలా గట్టిగా అరిచింది. వాళ్ళు వినిపించుకోకపోవడంతో ఆమెకు జీవు ఆగిపోలేదని... అది మూర్తి ప్లాన్ మేరకు కావాలని ఆపారని అర్థమైంది.

ఒక పుస్తకాన్ని చదవని వాళ్లు కూడా చదివినట్టు ప్రకటించుకుంటూ వుంటే, ఆ రచన విజయవంతమైనట్టే.

–జె.ఎం.సి.ఛార్జీ

ఆమెను ఆదుకోడానికి ఏ దేవుడూ, ఏ హీరో... ప్రత్యక్షం కాలేదు...!

## 2

"... ఆ తర్వాత ఏమైందోఊహించగలవా?" కథ చెప్పడం ఆపి జయ కళ్ళలోకి చూసిందామె.

"మేడమ్. కథ సస్పెన్స్‌లో ఆపి ప్రశ్నార్థకాలు వేసి మిగతా కథ మా వెండి తెరపై చూడండంటే వెయిట్ చెయ్యగలిగే తరం కాదు మాది. ఒకటి మాత్రం చెప్పగలను. సత్య పిరికితనంతో ఆత్మహత్య మాత్రం చేసుకొని వుండదు... ఆ మూర్తిగాణ్ణి చంపేసి..."

"లేదమ్మా. ఆమె ఎవర్నీ చంపలేదు. అలాగని పశ్చాత్తాపంతో తనను పెళ్లాడతానని వచ్చిన బోసుకి కాని, తన పతనానికి కారణమైన శ్రీరామమూర్తికి కాని సినిమాల్లోలా తలవంచి తాళి కట్టించుకొని వాళ్ళను మార్చాలని కూడా అనుకోలేదు..."

"వెరీ ఇంటరెస్టింగ్... మరి సత్య ఏం చేసిందంటారు.. ఇంతకీ ఈ కథ నాకు చెప్పడం..." ఉత్కంఠతో ఉక్కిరిబిక్కిరవుతోంది జయ.

"నువ్వు కూడా సత్య మార్కు పిల్లవే గనుక. నీ వెంట పడుతున్న కాలేజీ రోమియో సినిమా హాల్లో నీ జెడ పట్టుకొని లాగాడని ఇంత రాత్రి వేళ పోలీసు స్టేషన్‌కి కంప్లైంటు ఇవ్వడానికొచ్చావ్.. ఈ రూమ్‌లో నాకు బదులుగా ఏ శ్రీరామమూర్తి లాంటి వాడో వుంటే నీ పరిస్థితి ఎలా వుండేది? మీ పెద్దలకో, ప్రిన్సిపాల్‌కో చెప్పి... లాభం లేదనుకొన్న తర్వాత... అప్పుడు ఇక్కడికి రావాల్సింది. నీకు పిరికి మందు పోస్తున్నాననుకోకు. పోలీసు స్టేషన్ గుడిలాంటిదే... అయితే ఎన్ని గుళ్ళలో దీపాలుండి భద్రంగా బయటపడగలమనేది అడగకూడని ప్రశ్న. అఫ్‌కోర్స్. నీ విషయంలో వెంటనే యాక్షన్ తీసుకుంటాను. ఆ కుర్రాణ్ణి తీసుకొచ్చి సెల్‌లో వేయిస్తాను... సరేనా! కాని నువ్వు జీవితంలో ఓ విషయాన్ని గుర్తుంచుకో. అన్యాయాన్ని ఎదిరించాల్సిందే... అయితే ప్రతి చిన్న విషయానికి నిన్ను నువ్వు ఓ కిరణ్ బేడి లాగో... సినిమాల్లో విజయశాంతిలాగో ఊహించుకోకు..."

"మీ సలహాని పాటిస్తాను. థాంక్యూ మేడమ్. కిరణ్ బేడి లాంటి మీరు ఈ టైమ్‌లో ఇక్కడున్నారని తెలిసే నేను లోపలికొచ్చే సాహసం..."

"మంచిది. కాని అంత గొప్ప లేడీతో నన్ను పోల్చకు. నేను మనలాంటి కొందరికైనా అన్యాయం జరగనివ్వకూడదని... అది మూర్తినో మరో ఇద్దరు, ముగ్గుర్నో చంపడం కంటె మేలైన పరిష్కారమని.. పట్టుదలగా పోలీసు ఆఫీసరైన ఆ సత్యవతిని...! అన్నట్టు నువ్వింటికెళ్ళాలి కదా..." అంటూ బెల్ నొక్కుతున్న డి.ఎస్.పి. సత్యవతి కేసి నమ్మలేనట్టు కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయింది జయ. *